
హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచి-తంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. గిద్యోను సిద్దపడుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

## అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయడానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   గిద్యోను సిద్ధపడుట

**న్యాయాధిపతులు 6 వ అధ్యాయము**

**ఉద్దేశము**: చిన్న విషయాలలో కూడా దేవుని యందు విశ్వాసముంచి నప్పుడే, దేవుని చేత గొప్పగా వాడబడగలము అని చూపించుట.

**ముఖ్యాంశము**: ఒక ఆపిల్ పండ్ల బుట్టలో కొన్ని చెడిపోయిన పండ్లు ఉంటే వాటి వలన మిగిలిన పండ్లు అన్నీ పాడైపోతాయి కదా? మంచి పండ్లు ఎక్కువ ఉన్నా ఆ చెడ్డ పండ్లను మంచిగా మార్చలేవు. దేవుని ప్రేమించని ప్రజలతో స్నేహము చేసిన ఇశ్రాయేలీయులు ఏ విధముగా చెడిపోయారో చూద్దాము.

**గతవారము**: చనిపోకముందు యెహోషువ కొన్ని సూచనలు ఇచ్చి వీడ్కోలు చెప్పినట్లు చూసాము. దేవుడు ఎంతో ప్రేమ, దయ కలిగి వారిని ఐగుప్తు చెరలో నుండి విడిపించిన సంగతిని యెహోషువ గుర్తు చేశాడు. వారు కనాను దేశమును స్వాధీన పరచుకొనునట్లు చేశాడు. తరువాత యెహోషువ వారికి చాలా ముఖ్యమైన విషయాన్ని చెప్పాడు. యెహోషువ వారితో - “మీరు దేవుని ప్రజలు. మీరు ఆయనకు విధేయులై ఆయనను ప్రేమించాలి. ఈ దేశములో దేవుని ప్రేమించని జనులు ఇంకను ఉన్నారు గనుక వారిని తరిమి వేయాలి. అలా చేయకుండా వారితో స్నేహము చేసినట్లయితే మీరు కూడా వారి వలె చెడుతనమునకు అలవాటు పడతారు. అప్పుడు వారు మిమ్మును తమ దేవతల తట్టు త్రిప్పుతారు” అని చెప్పాడు.

యెహోషువ మాట్లాడుట ముగించిన తరువాత ఇశ్రాయేలీయులు అతనితో - “మేము ప్రభువుకు లోబడి ఉండెదము. ఇక్కడి దేవతలను పూజించము” అని ప్రమాణం చేశారు. ఒకవేళ వారు అక్కడి దేవతలను పూజిస్తే దేవుడు వారికి ఆశీర్వాదాలకు బదులుగా శాపములను, తెగుళ్లను ఇస్తాడు అని హెచ్చరించాడు. ప్రభువుకు దూరమైతే వారి పరిస్థితి ఎలా ఉంటుందో వారికి వివరించాడు. విచారకరమైన విషయం ఏమిటి అంటే యెహోషువ మరణించుటకు ముందే ఇశ్రాయేలీయులలో కొందరు దేవునికి అవిధేయత చూపటం మొదలుపెట్టారు.

**ఇశ్రాయేలీయులు అవిధేయత చూపుట**: యెహోషువ, ఇశ్రాయేలీయుల పెద్దలు మరణించిన తరువాత ఇశ్రాయేలీయులు దేవునికి దూరముగా వెళ్ళుటకు మొదలుపెట్టారు. యెహోషువ యెదుట చేసిన ప్రమాణమును నిర్లక్ష్యపెట్టి దేవుని ఆజ్ఞలు అతిక్రమించుటకు మొదలు పెట్టారు. అక్కడి జనులను వెళ్లగొట్టుటకు బదులుగా వారితో స్నేహము చేయుటకు మొదలుపెట్టారు. అప్పుడు ఏమి జరిగిందో తెలుసా? ఇశ్రాయేలీయులు అక్కడి ప్రజల అలవాట్లు, ఆచారాలు నేర్చుకొని వారి దేవతలను పూజించుటకు మొదలుపెట్టారు. ఎంత భయంకరం! ప్రభువు వారి యెడల ఎన్నో గొప్ప కార్యములు చేసిన తరువాత కూడా వారు ఆ విధముగా చేయటం ఎంత విచారకరం! మరి దేవుడు వారి పట్ల ఎలా ఉన్నాడు? మనము ఒకరి పట్ల ఎంతో ప్రేమ,దయ చూపి వారికి ఎంతో సహాయం చేస్తే, వారు కొంతకాలం తరువాత మనలను పట్టించుకోకుండా, మాట్లాడకుండా ఉంటే ఎలా అనిపిస్తుంది? తన మాటలను నిర్లక్ష్యపెట్టి, తనకు దూరమైపోతున్న ఇశ్రాయేలీయులను దేవుడు శిక్షించ బోతున్నాడు.

**దేవుడు ఇశ్రాయేలీయులను శిక్షించుట**: దేవుడు ఇశ్రాయేలీయుల మీద కోపముతో దోచుకొను వారికి వారిని అప్పగించాడు. అంతేకాకుండా చుట్టూ ఉన్న వారి శత్రువుల చేతికి ఇశ్రాయేలీయులను అప్పగించాడు. మిద్యానీయులు అందరి కంటే ఎక్కువగా వారి పట్ల కఠినంగా ప్రవర్తించ సాగారు.

ఇశ్రాయేలీయులు విత్తనములు విత్తిన తరువాత, మిద్యానీయులు ప్రతి సంవత్సరము తమ పశువులను గుడారములను తీసుకుని మిడతల దండు వలె విస్తారముగా దండెత్తుతుండేవారు. వారు ఇశ్రాయేలీయుల పంటలో, కాపులో దేనిని మిగలకుండా తీసుకుని పోయేవారు. వారి పశువులను కూడా మిద్యానీయులు తీసుకుని వెళ్ళేవారు. ఇశ్రాయేలీయులు మిద్యానీయులకు ఎంతో భయపడుతుండే వారు. వారు ఎంతో హీనదశకు చేరుకొని తమ శత్రువులను ఎదిరించలేని బలహీన స్థితికి చేరుకున్నారు. వారు మిద్యానీయులు దండెత్తు సమయానికి వారి ఎదుట నిలువలేక కొండలలో నున్న వాగులు, గుహలలో దాగి ఉండేవారు. మిద్యానీయులు వెళ్లి పోయిన తరువాత వారు తిరిగి తమ ఇళ్లకు వచ్చేవారు. కానీ అప్పటికి వారికి ఏమి మిగిలి ఉండేది కాదు. ఈ రీతిగా ఏడు సంవత్సరములు జరుగగా ఇశ్రాయేలీయులు ఎంతో

దిగులు చెందారు. వారికి తినడానికి ఆహారం కూడా ఉండేది కాదు. వారు ఎంతో భయముతో బాధతో జీవిస్తున్నారు. ఆ పరిస్థితులలో వారు ప్రభువును గుర్తు తెచ్చుకున్నారు. ఇతర దేవతలను పూజించి తమ దేవునికి కోపము కలిగించామని గ్రహించారు. మిద్యానీయుల వలన కలిగిన బాధను బట్టి వారు జీవముగల దేవునికి ప్రార్థించుట మొదలుపెట్టారు. తమపై దయ చూపుమని ఎలుగెత్తి మొరపెట్టారు. ఆహారము కొరకు మాత్రమే కాక, తమ పాపములు క్షమించమని ప్రార్థించారు. మరి వారి ప్రార్థనలు దేవుడు అంగీకరించాడా ? అవును, వారు దేవుని దయను పొందుటకు పాత్రులు కాకపోయినా, పశ్చాత్తాపముతో ప్రార్థించడం బట్టి దేవుడు వారిని క్షమించాడు. ఇశ్రాయేలీయులను మిద్యానీయుల చేతినుండి తప్పించుటకు ప్రభువు ఏమి చేశాడో చూద్దాము.

**దేవుడు గిద్యోనును పిలుచుట**: దేవుడు ఇశ్రాయేలీయులను మిద్యానీయుల చేతినుండి విడిపించుటకు గిద్యోను అనే వానిని నాయకుడిగా ఏర్పరచాడు. గిద్యోను తండ్రి వ్యవసాయము చేసేవాడు. ఒకరోజు గిద్యోను మిద్యానీయులకు కనిపించకుండా గానుగ చాటున గోధుమలను దుళ్ల గొడుతున్నాడు. అప్పుడు ఒక అద్భుతమైన విషయం జరిగింది. ప్రభువు దూత గిద్యోనుకు కనబడి - “పరాక్రమము గల బలాఢ్యుడా ప్రభువు నీకు తోడై ఉన్నాడు” అని చెప్పాడు. అందుకు గిద్యోను - “చిత్తము నా యేలినవాడా, ప్రభువు మాకు తోడైయుండిన యెడల ఇదంతయు మాకేల సంభవించెను? ప్రభువు ఐగుప్తులో నుండి మమ్మును రప్పించెనని చెప్పుచు మా పితరులు మాకు వివరించిన ఆయన అద్భుత కార్యములన్నియు ఏమాయెను? ప్రభువు మమ్మును విడిచిపెట్టి మిద్యానీయుల చేతికి మమ్మును అప్పగించెను” అని చెప్పాడు. అప్పుడు ప్రభువు గిద్యోనుతో - “బలము తెచ్చుకొని వెళ్లి మిద్యానీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షింపుము నిన్ను పంపిన వాడను నేనే” అని చెప్పాడు. ప్రభువు చెప్పిన మాటలకు గిద్యోను ఎంతో ఆశ్చర్యపోయాడు. గిద్యోను దేవునితో- “చిత్తము నా యేలినవాడా దేని సహాయము చేత నేను ఇశ్రాయేలీయులను రక్షింపగలను? నేను ఎన్నికలేని వాడను” అని చెప్పగా దేవుడు గిద్యోనుతో - “అయిననేమి? నేను నీకు తోడైయుందును గనుక ఒకే మనుష్యుని హతము చేసినట్లు మిద్యానీయులను నీవు హతము చేయుదువు” అని సెలవిచ్చాడు.

సర్వశక్తిమంతుడైన ప్రభువే తనతో మాట్లాడుచున్నాడు అని గ్రహించి గిద్యోను ఎంతగానో భయపడ్డాడు. అప్పుడు ప్రభువు గిద్యోనుతో - “నీకు సమాధానము భయపడకుము, నీవు చావవు” అని చెప్పాడు. ఇది చూచినప్పుడు దేవుడు మనకు ఏదైనా పనిని అప్పగిస్తే దానిని చేయుటకు అవసరమైన సహాయాన్ని కూడా ఆయనే అందిస్తాడు అని మనం గ్రహించవచ్చు.

**గిద్యోను విశ్వాసము పెరుగుట**: ఆ రోజు రాత్రి ప్రభువు గిద్యోను కు కనిపించి నీ తండ్రి కట్టిన బయలు యొక్క బలిపీఠమును పడగొట్టి దానికి పైగానున్న దేవతా స్తంభమును నరికి వేయమని ఆజ్ఞాపించాడు. గిద్యోను కు అది ఎంతో కష్టమైన పని. ఇశ్రాయేలీయులు కనాను దేశపు ప్రజలతో స్నేహము చేసి వారి దేవతలను విగ్రహాలుగా చేసికొని పూజించటం మొదలుపెట్టారు. గిద్యోను తండ్రి కూడా అలాగే చేసాడు. ఇప్పుడు గిద్యోను ఆ విగ్రహాలను బలిపీఠాలను పడగొడితే వారికి తప్పక కోపం వస్తుంది. గిద్యోను భయముచేత పగటిపూట ఆ పని చేయలేక రాత్రి సమయమందు పది మందిని తీసుకొని ప్రభువు చెప్పినట్లుగా బయలు బలిపీఠమును, దేవతా స్తంభమును పడద్రోసాడు. ఆ స్థలములోనే ప్రభువుకు బలిపీఠము కట్టాడు. ఆ ఊరి వారు వేకువనే లేచినప్పుడు బయలు యొక్క బలిపీఠము విరుగగొట్టబడి, దేవతా స్థంభము పడద్రోయబడి ఉండుట చూచారు. అప్పుడు వారు కోపంతో నిండిన వారై గిద్యోనును చంపుటకు నిర్ణయించుకున్నారు. అప్పుడు గిద్యోను తండ్రి బయలు నిజమైన దేవత అయితే తనను తాను కాపాడుకొనగలడు అని వారికి చెప్పి గిద్యోనును కాపాడాడు. ప్రభువు తాను చెప్పిన విధముగా గిద్యోనుకు తోడుగా ఉండి అతడు మరణించకుండా క్షేమంగా ఉంచాడు.

**గిద్యోను ప్రభువును సూచకక్రియ కొరకు అడుగుట**: తనతో మాట్లాడినది ప్రభువే అని గిద్యోనుకు తెలుసు. తనను దేవుడు ప్రజల చేతి నుండి కాపాడినట్లు కూడా గ్రహించాడు, కానీ మిద్యానీయులపై దేవుడు తనకు తప్పక విజయాన్ని కలుగజేస్తాడు అనే విషయాన్ని ఖచ్చితంగా తెలుసుకోవాలి అనుకున్నాడు. గిద్యోను ఒక సూచకక్రియను చూపుమని దేవునికి ప్రార్థించాడు. ప్రభువుతో - “నేను కళ్ళమున గొర్రె బొచ్చు ఉంచిన తరువాత నేల అంతయు ఆరియుండగా ఆ గొర్రె బొచ్చు మీద మాత్రమే మంచు పడిన యెడల నీవు సెలవిచ్చినట్లు ఇశ్రాయేలీయులను నా మూలముగా రక్షించెదవని నేను నిశ్చయించుకొందును” అని చెప్పాడు. అతడు ఉదయమే లేచి ఆ బొచ్చును పిండగా ఒక పాత్ర పూర్తిగా నీటితో నిండిపోయింది. ఎంత గొప్ప అద్భుతం! గిద్యోనుకు దేవుని పై ఎంతో విశ్వాసం కలిగింది. కానీ గిద్యోను మరియొక అద్భుతాన్ని దేవుని దగ్గర నుండి చూడాలి అనుకున్నాడు. రెండవసారి నేల అంతటా మంచుపడి

తాను ఉంచిన గొర్రె బొచ్చు మీద పడకూడదు అని ప్రార్థించగా, అదే విధముగా తెల్లవారి చూడగా అ బొచ్చు మాత్రము పొడిగా ఉండునట్లు దేవుడు చేశాడు. గిద్యోను ఈ రెండు సూచక క్రియలను బట్టి దేవుని మహా శక్తిని గుర్తించాడు. తాను మిద్యానీయులపై విజయం సాధించగలను అని విశ్వసించాడు.

గిద్యోను ఏ విధముగా మిద్యానీయులను జయించాడో వచ్చేవారం చూద్దాము.

**సందేశము**: ఇశ్రాయేలీయులు ఇతర దేవతలను పూజించుట ద్వారా ప్రభువు ఆజ్ఞలను అతిక్రమించారు. దేవుడు కోపముతో ఇశ్రాయేలీయులు మిద్యానీయుల చేతిలో శ్రమలను పొందునట్లు చేశాడు. వారు తమ శ్రమలలో తిరిగి ప్రభువుకు మొఱ్ఱపెట్టగా ఆయన గిద్యోనును వారికి నాయకుని (న్యాయాధిపతి) గా నియమించాడు.

గిద్యోను మొదట భయపడ్డాడు. తాను ఎన్నిక లేని బలహీనుడు గనుక శత్రువులతో యుద్ధము చేయలేను అని తలంచాడు. ప్రభువు ఒక చిన్న పనిని అప్పగించి గిద్యోనును యుద్ధము కొరకు సిద్ధపరచాడు.

తన తండ్రి కట్టించిన బలిపీఠమును, దేవతా స్తంభమును పడగొట్టి ప్రభువుకు బలిపీఠము కట్టించి బలిని అర్పించిన తరువాత దేవుని యందు విశ్వాసముంచాడు. దేవుడు చేసిన రెండు సూచక క్రియలు గిద్యోను యొక్క విశ్వాసాన్ని బలపరచాయి.

**అన్వయింపు**: యవ్వనస్తులు గా ఉన్నప్పుడే విశ్వసించినవారికి, పెద్దవారయిన తరువాత దేవుడు వారికి గొప్ప పనులను అప్పగిస్తాడు అని మనము గ్రహించాలి. దేవుడు ఒక పనిని అప్పగించినప్పుడు దానిని చేయుటకు అవసరమైన సహాయాన్ని కూడా ఆయన అందిస్తాడు అని గిద్యోను తెలుసుకున్నాడు. గిద్యోను భయము చూచి దేవుడు కోపము తెచ్చుకొనక అతనిని ధైర్య పరిచాడు. దేవుడు అప్పగించిన చిన్న పనిని చేసిన తరువాత మిద్యానీయులను జయించగలను అనే ధైర్యం గిద్యోనుకు కలిగింది. మనము కూడా దేవుడు మనకు తోడుగా ఉండి సహాయం చేస్తాడు అని విశ్వాసముంచాలి. మనము క్రైస్తవులమైన యెడల అన్ని పనులలో దేవుడు మనతో ఉండి నడిపిస్తాడు అనే విషయం మరిచిపోకూడదు.

**కంఠతవాక్యము**: నన్ను బలపరచు వాని యందే నేను సమస్తమును చేయగలను (ఫిలిప్పి 4:13).

# గిద్యోను సిద్ధం చేయబడ్డాడు



గిద్యోను విగ్రహాలను పడగొట్టి, నిజమైన దేవునికి
ఒక బలిపీఠాన్ని కట్టాడు. న్యాయాధి అధ్యా. 6

# గిద్యోను సిద్ధం చేయబడ్డాడు




గిద్యోను విగ్రహాలను పడగొట్టి, నిజమైన దేవునికి
ఒక బలిపీఠాన్ని కట్టాడు. న్యాయాధి అధ్యా. 6

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గా | డి | ద | ఛ | ఋ | శ | ఘ | మం | చు | బా | ధిం | ప | బ | డ | టం | ఆ |
| ఋ | య | భి | మ | ప | శ | ఋ | దే | వ | త | లు | గో | ధు | మ | లు | ఛ |
| ఋ | ర | ఛ | న | గి | ద్యో | ను | ఢ | శ | భ | అ | భి | యో | ఢ | భి | ఆ |
| ఋ | అ | ఏ | ష్షే | భ | ఋ | సూ | చ | న | ఏ | ర్ప | ఆ | వా | శ | ఆ | ఘ |
| క | బీ | ఋ | టూ | ప | మి | డ | త | లు | త | ణ | భ | ష | భి | ప | త |
| టా | యె | గా | ర | భి | అ | మో | రీ | యు | లు | ము | ర | ఋ | ఢ | త | భి |
| క్ష | జ్రీ | జా | గా | ను | గ | ర | అ | ద్భు | త | కా | ర్య | ము | లు | ఛ | ఛ |
| ము | యు | గు | డా | ర | ము | లు | యె | ప | శు | వు | లు | ప్ర | వ | క్త | శ |
| పొం | డు | ఐ | గు | ప్తు | ఢ | య | రు | ఢ | ఒ | ప్రా | పి | త | రు | లు | ఘ |
| గ | ఏ | ఆ | షే | రు | అ | మ | బ్బ | ఛ | య | ఘ | మే | క | ఋ | ఛ | త |
| ని | దూ | ఆ | భూ | మి | బీ | స్త | య | కు | టుం | బ | ము | ఏ | ఛ | ఆ | ఛ |
| భ | త | త | న | ఒం | యె | కి | లు | ఢ | ఘ | గొ | జె | ఢ | ఎ | ద్దు | ఆ |
| క్ష్య | లు | ఢ | స్తా | టె | జె | వృ | శ | త | భి | ట్ట | టూ | య | ఏ | ఘ | ఏ |
| ము | గొ | ర్రె | లి | లు | రు | క్ష | ఘ | ఆ | భూ | టొ | లూ | ప | కో | డె | ఋ |
| లు | భ | త | శ | ఋ | ఘ | ము | ఆ | ఋ | మి | చ్చు | ను | ఢ | ఢ | ఆ | ర |
| భి | భ | ఆ | త | ప | ఛ | య | ర | య | భి | య | శ | త | ఆ | ఏ | ఏ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. భూమి
2. గాజా
3. గొర్రె
4. ఎద్దు
5. గాడిద
6. పశువులు
7. గుడారములు
8. మిడతలు
9. ఒంటెలు
10. ప్రవక్త
11. ఐగుప్తు
12. బాధింపబడటం
13. దేవతలు
14. అమోరీయులు
15. మస్తకివృక్షము
16. ఒఫ్రా
17. యోవాషు
18. అబీయెజ్రీయుడు
19. గిద్యోను
20. గోధుమలు
21. గానుగ
22. అద్భుతకార్యములు
23. పితరులు
24. కుటుంబము
25. మనష్షే
26. కటాక్షము
27. సూచన
28. అర్పణము
29. మేక
30. పొంగనిభక్ష్యములు